




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 256 | కర్నూలు | శుక్రవారం అక్టోబర్ 17 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# మోదీ విజయం భారత్ విజయం... అదే మన విజయం

21వ శతాబ్దపు నేత నరేంద్ర మోదీ
కేంద్ర సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు
జీఎస్టీ 2.0తో ప్రజలకు పొదుపూ-భరోసా
త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచ్
సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు
బీహార్ లో ఎన్డీఏ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేసిన సీఎం
ప్రధాని మోదీతో కలిసి శ్రీశైల మహాక్షేత్రాన్ని దర్శించుకున్న ముఖ్యమంత్రి
రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని మోదీ






కర్నూలు,(శ్రీచక్ర) అక్టోబరు 16: కేంద్రంలో రాష్ట్రంలోని ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని సీఎం అన్నారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. ముఖ్యమంత్రిగా.. ప్రధానిగా 25 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియచేశారు. అత్యంత అంకిత భావంతో దేశానికి సేవలు అందిస్తున్న మోదీ ఓ విశిష్టనేత అని కొనియాడారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారని.. ఆయన 21 వ శతాబ్దపు నేత అని సీఎం వ్యాఖ్యానించారు. ఎలాంటి విరామం లేకుండా ప్రజల సేవలోనే ఆయన అంకితమై ఉన్నారని.. తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని అన్నారు. దేశ అభివృద్ధి కోసం ఆయన కీలకమైన సంస్కరణలు తీసుకువచ్చారని తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటోందని అన్నారు. 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని...

(మిగతా 2లో )

# స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం

గూగుల్ రాకతో ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తోంది
ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీచంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి
నారా లోకేష్ సారథ్యంలో పండుగలా జీఎస్టీ సంస్కరణల ప్రచారం
కర్నూలులో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ
ఏపీలో రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ప్రధాని







కర్నూలు, అక్టోబర్ 16(శ్రీచక్ర) : వికసిత్ ఏపీతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే జీఎస్టీ సంస్కరణలకు సార్థకత చేకూరుతుందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటివి సాకారం కావడంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఏపీ యువత ఎంతో చైతన్య కలిగిన వారని... సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటి వారి నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో వెళ్తోందని... కేంద్రం కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తుందని ప్రధాని చెప్పారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గురువారం నన్నూరు చెక్ పోస్ట్ సమీపంలో జరిగింది. శ్రీశైలంలో మల్లిఖార్జున స్వామి వారిని, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అనంతరం ప్రధాని కర్నూలు చేరుకున్నారు. కర్నూలులో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ జీఎస్టీ బచత్ ఉత్సవ్ పై ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికకు చేరుకున్న ప్రధానికి మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి చేరుకున్నారు. ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా వచ్చిన ముగ్గురు నేతలకు భారత్ మాతాకీ జై అంటూ మువ్వెన్నల జెండాలతో ప్రజలు స్వాగతం పలికారు. బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ..."ఆంధ్రప్రదేశ్ శాస్త్రసాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం, యువత ఎంతో చైతన్యవంతులు. ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. గత 16 నెలల్లో డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ఏపీలో ప్రగతి వేగంగా జరుగుతోంది. ఢిల్లీ, అమరావతిలు రెండూ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తున్నాయి. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా నడుస్తోంది. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ నాతో చెప్పారు. డేటా సెంటర్, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది. ఈ విషయంలో సీఎం చంద్రబాబు విజన్ ను అభినందిస్తున్నాను. 21వ శతాబ్దపు మాన్యుఫాక్చరింగ్ కేంద్రంగా ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత్ ఉత్పత్తి కేంద్రంగా రూపు దిద్దుకుంటోంది. ఆత్మనిర్భర్ భారత్ లో ఏపీ కీలకంగా మారింది." అని ప్రధాని అన్నారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రగతిని కాంగ్రెస్ నాశనం చేసింది "కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఏపీ ప్రగతి ద్వారాలు తెరుచుకుని వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా కీలకం. రాయలసీమ అభివృద్ధితోనే ఏపీ అభవృద్ధి ఉంది. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఏపీ వేగవంతమైన అభివృద్ధి కోసం కొప్పర్తి -ఒర్వకల్ పారిశ్రామిక నోడ్ల ద్వారా పచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రాయలసీమలోని ప్రతి జిల్లాలోనూ ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ తయారవుతోంది. కృష్ణా జిల్లా నిమ్మకూరులో రక్షణ రంగానికి చెందిన నైట్ విజన్ గాగుల్స్, క్షిపణుల సెన్సార్లు, డ్రోన్ గార్డులను తయారు



# ప్రధాని మోదీ మన అందరి భవిష్యత్తు కాపాడే నాయకుడు: సీఎం చంద్రబాబు



కర్నూలు, అక్టోబరు16(శ్రీచక్ర) : ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన అందరి భవిష్యత్తు కాపాడే నాయకులని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడువ్యాఖ్యానించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరూ లాభం పొందారని పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలు తెచ్చిన మోదీకి ఏపీ తరపున ధన్యవాదాలు తెలిపారు. బ్రిటీష్ వారిని గజగజలాడించిన ఉయ్యాలవాడ పుట్టిన పౌరుష గడ్డ 25 ఏళ్లుగా ప్రజా సేవలో సీఎంగా, ప్రధానిగా మోదీ ఉన్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. కర్నూలు జిల్లాలోని నన్నూరులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్' బహిరంగసభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు.చాలా మంది ప్రధానులతో పనిచేసినా.. మోదీ వంటి నేతను చూడలేదని అభివర్ణించారు. ఎలాంటి విశ్రాంతి లేకుండా నిరంతరం మోదీ పనిచేస్తూనే ఉన్నారని చెప్పుకొచ్చారు. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రస్థానంలో నిలుస్తుందని ఉద్ఘాటించారు. మోదీ సంకల్పంతో 11వ స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరామని వివరించారు. ఆపరేషన్ సిందూర్.. మన సైనిక బలం నిరూపించిందని కొనియాడారు. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని మోదీ అని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.




# నక్సలిజంపై యుద్ధం.. అమిత్ షా సంచలన ప్రకటన..



కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2026, మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని ప్రతిన బూనిన సంగతి తెలిసిందే. ఆ దిశగా గత కొన్ని నెలల నుంచి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. భద్రతా దళాలు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో విజృంభిస్తున్నాయి. నక్సల్స్‌ను ఏరిపారేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే చాలా మంది నక్సలైట్లు ప్రాణ భయంతో లొంగిపోతున్నారు.మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న కీలక నేతలు సైతం లొంగిపోతున్నారు. గత రెండు రోజుల్లో ఛత్తీష్‌గఢ్, మహారాష్ట్రలకు చెందిన 258 మంది నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దీనిపై కేంద్ర మంత్రి అమిత్ షా తన ఎక్స్ ఖాతాలో గురువారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో .. 'నక్సలిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఇది కీలకమైన రోజు. ఈ రోజు ఛత్తీష్‌గఢ్‌కు చెందిన 170 మంది నక్సలైట్లు లొంగిపోయారు.నిన్న 27 మంది లొంగిపోయారు. నిన్న మహారాష్ట్రకు చెందిన 61 మంది నక్సలైట్లు లొంగిపోయారు. కేవలం రెండు రోజుల్లోనే 258 మంది నక్సలైట్లు హింసను వదిలిపెట్టేశారు. నేను వారి నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేస్తున్న నిరంతర కృషి కారణంగా నక్సలిజం అంతం అవ్వబోతోంది అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# సంపాదకీయం

## వెండితెర వెలుగులే బెటర్.

సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టడం మన దేశంలో కొత్త కాదు. ఎన్టీఆర్, ఎంజీఆర్, జయలలిత వంటి దిగ్గజాలు వెండితెరపై తమ ఇమేజ్‌ను రాజకీయ విజయాలుగా మలచుకున్నారు. అయితే, ఈ గ్లామరస్ ప్రయాణంలో విజయ శిఖరాలను చేరుకున్నవారు కొందరైతే, క్షేత్రస్థాయి రాజకీయాల కష్టాలు, ఆర్థికపరమైన ఇబ్బందులతో నిరాశకు గురైనవారు ఎంతో మంది ఉన్నారు. రాజకీయాల వల్ల నష్టం తప్ప లాభం లేదని భావించేవారు ఈ మధ్య పెరుగుతున్నారు. తాజాగా కేరళకు చెందిన బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి సురేశ్ గోపీ .., బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు ఈ వాస్తవాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయి.కేరళ నుంచి బీజేపీ తరఫున గెలిచి కేంద్ర మంత్రివర్గంలో స్థానం పొందిన సురేశ్ గోపీ, రాజకీయాల్లో లాభం కంటే నష్టమే ఎక్కువని బహిరంగంగా ప్రకటించడం సంచలనం సృష్టించింది. సినిమాలు చేసుకుంటే మంచి ఆదాయం ఉండేదని, కానీ రాజకీయాల్లోకి వచ్చాక ఆదాయం తగ్గిపోయిందని, అవసరాలు తీరడం లేదని ఆయన వాపోయారు. మంత్రి పదవిని వదిలేసి మళ్లీ సినిమాల్లోకి వెళ్లాలని యోచిస్తున్నట్లు చెప్పడం, రాజకీయ జీవితంపై ఆయనకున్న అసంతృప్తిని తెలియజేస్తుంది.దీనికి కొనసాగింపుగా, హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నుంచి లోక్‌సభకు ఎన్నికైన కంగనా రనౌత్ కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సినీ రంగాన్ని, రాజకీయ రంగాన్ని పోల్చుతూ.. రాజకీయం చాలా కష్టమని, పైగా ఇందులో ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువని నిట్టూర్చారు. ఒక నిజాయితీపరుడైన ఎంపీకి వచ్చే జీతం తమ నియోజకవర్గాల్లో పర్యటనలు, పీఏల జీతాలు, ఇతర అవసరాలకు సరిపోవడం లేదని, లక్షల్లో ఖర్చవుతోందని ఆమె వివరించారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే నిజాయితీగా ప్రజా సేవ చేసేందుకు ఎవరూ ముందుకు రారని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ స్థాయి సమస్యలను కూడా తమ వద్దకు ప్రజలు తీసుకొస్తున్నారని, వాటిని సొంత డబ్బుతో పరిష్కరించమని అడుగుతున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు.సినిమా రంగంలో నటులు భారీ పారితోషికాలు అందుకుంటారు. వారికి ఉండే ప్రజాదరణ, స్టార్‌డమ్ తక్కువ కాలంలోనే కోట్లలో ఆదాయాన్ని ఆర్జించి పెడుతుంది. అదే సమయంలో, రాజకీయాలు ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పనిచేసే ప్రజాప్రతినిధులకు ఆదాయం కంటే ఖర్చులే అధికం. సినిమా స్టార్‌గా ఒక్క సినిమాకు కోట్లు తీసుకునేవారు, రాజకీయాల్లోకి వచ్చాక జీతం, అలవెన్సులు మాత్రమే ప్రధాన ఆదాయ వనరుగా ఉంటాయి. ఇది వారి మునుపటి ఆదాయంతో పోలిస్తే చాలా తక్కువ. ప్రజాప్రతినిధి అయిన తర్వాత నియోజకవర్గంలో పర్యటనలు, కార్యకర్తలను, ప్రజలను కలుసుకోవడం, వారి సమస్యలను పరిష్కరించడానికి అయ్యే ఖర్చులు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉంటాయి. నటులకు తెరపై ఉండే గ్లామర్, రాజకీయాల్లో కనిపించదు. ఇక్కడ నిజమైన ప్రజాసేవ, క్షేత్రస్థాయి కష్టాలు, రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయి. సినిమాలు, రాజకీయాలు రెండూ సమయాన్ని, శక్తిని డిమాండ్ చేస్తాయి. సినిమా పారితోషికం కోసం కొంత సమయం కేటాయించి, రాజకీయాలకు పూర్తి న్యాయం చేయలేకపోవడం, లేదా పూర్తిగా సినిమాలను వదులుకోలేకపోవడం వంటి సందిగ్ధత కూడా వారిలో ఆందోళన కలిగిస్తుంది.సురేశ్ గోపీ, కంగనా రనౌత్ వంటి ప్రముఖ నటుల వ్యాఖ్యలు? వెండితెర వెలుగులు, రాజకీయాల క్లిష్టత మధ్య ఉన్న ఆర్థిక, వాస్తవ వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. గోపి కేరళ నుండి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు, బిజెపి అనుభవజ్ఞుడైన సి సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రివర్గంలో తన స్థానంలో నియమించాలని సిఫార్సు చేశారు. మాస్టర్ రాజకీయ సహకారాలను ఆయన హైలైట్ చేస్తూ "నన్ను తొలగించిన తర్వాత సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రిగా చేయాలని నేను నిజాయితీగా చెబుతున్నాను. ఇది కేరళ రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయంగా మారుతుందని నేను నమ్ముతున్నాను" అని అన్నారు. 1994లో సిపిఐ(ఎం) కార్యకర్తలు చేసిన దాడిలో రెండు కాళ్లను కోల్పోయిన రాజకీయ హింస నుండి బయటపడిన మాస్టర్, ఉత్తర కన్నూర్ రాజకీయాల్లో మంచి పేరు సంపాదించారు.మలయాళ సినిమా రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటులలో ఒకరైన సురేష్ గోపి 2016 అక్టోబర్‌లో బిజెపిలో చేరారు. 2024లో త్రిసూర్ నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుండి, గోపి తన సినీ కెరీర్‌ను చాలావరకు నిలిపివేశారు, కానీ తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే నటనకు తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు అనేకసార్లు వ్యక్తం చేశారుప్రజా జీవితంలో నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేయాలంటే, ఆదాయం కంటే ఖర్చులే అధికంగా ఉండే ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో, తగినంత జీతం, అలవెన్సులు లేకపోవడం వల్ల నిస్వార్థ ప్రజాసేవకు అడ్డుగోడగా మారుతుందని ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. సినిమా రంగం నుంచి వచ్చిన సెలబ్రిటీలకు ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోని ఈ ఖర్చుల తత్వం బోధపడుతున్నట్టు కనిపిస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత ఆవేదన మాత్రమే కాదు, భారత రాజకీయాల్లో నిజాయితీగా పనిచేయాలనుకునే ప్రతి ప్రజాప్రతినిధి ఎదుర్కొనే సవాలుకు అద్దం పడుతోంది.

# మోదీ విజయం భారత్ విజయం... అదే మన విజయం


మొదటిపేజీ తరువాయి...

వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047కు దేశం సూపర్ పవర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా సైనిక పరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటేలా చేశారని ముఖ్యమంత్రి అన్నారు.జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ లాభమేఒకే దేశం ? ఒకే పన్ను ? ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని.. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు లబ్ది కలిగించేలా సంస్కరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్ కాస్తా ఇవాళ భరోసా ఉత్సవ్ గా మారిందని చంద్రబాబు అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్ గా పొదుపు జరిగిందని సీఎం అన్నారు. స్వదేశీ మంత్రమే బ్రహ్మాస్త్రంప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్న టారిఫ్ లను ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ పిలుపే తారకమంత్రం అవుతుందని సీఎం అన్నారు. ఈ స్వదేశీ పిలుపును అందిపుచ్చుకుని సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకూ చిప్ ల నుంచి షిప్పుల వరకూ ఏపీలోనే ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మెగా డీఎస్సీ, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం-2.0, పెన్షన్ల పంపిణీ, వంటి సంక్షేమ పథకాలను కేంద్ర సహకారంతోనే సూపర్ హిట్ చేశామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి 16 నెలలుగా ప్రధాని మోదీ అందిస్తున్న సాయాన్ని మరువలేం అన్నారు. కేంద్రం సహకారంతో అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెట్టుబడులు సాధిస్తోందని విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్ల






పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్ వస్తోందని, నెల్లూరులో భారత్ పెట్రోలియం కార్పోరేషన్ రిఫైనరీ వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. రాయలసీమకు త్వరలో హైకోర్టు బెంచ్ రాబోతోందని సీఎం చెప్పారు. రాయలసీమలో స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరో స్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్ తయారీ, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, సిమెంట్ పరిశ్రమలు వస్తున్నాయన్నారు. వీటితో పాటు సెమీ కండక్టర్ యూనిట్, క్వాంటం వ్యాలీ రావడానికి కారణమైన ప్రధానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నట్టు సీఎం వ్యాఖ్యానించారు.ఏపీలో రూ.13,429 కోట్ల కేంద్ర ప్రాజెక్టులు రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు చెందిన రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. అలాగే ఇంకొన్నింటిని శంకుస్థాపనలు చేశారు. మరో రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. రూ.9,449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఇక రూ.2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేశారు. శంకుస్థాపనలు: విద్యుత్ ట్రాన్స్ మిషన్ వ్యవస్థ - రూ. 2886 కోట్లు, ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - రూ. 4922 కోట్లు, కొత్త వలస - విజయనగరం మధ్య 4వ లైన్ ? రూ. 493 కోట్లు, పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ - రూ. 184 కోట్లు, సబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి -రూ. 964 కోట్లు. ప్రారంభోత్సవాలు: రేణిగుంట - కడప - మదనపల్లె రోడ్డు - రూ. 82 కోట్లు, కడప ? నెల్లూరు - చునియంపల్లి రోడ్లు - రూ. 286 కోట్లు, కనిగిరి బైపాస్ రోడ్ - రూ. 70 కోట్లు, గుడివాడ-నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి ? రూ. 98 కోట్లు, కల్యాణదుర్గం - రాయదుర్గం - మొలకలమూరు రోడ్డు ? రూ. 13 కోట్లు, పీలేరు - కలసూర్ నాలుగు లేన్ల రోడ్ - రూ. 593 కోట్లు, నిమ్మకూరులోని ఃఇఒలో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి కేంద్రం -రూ. 362 కోట్లు, చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ ? రూ.200కోట్లు.జాతికి అంకితం:కొత్తవలస ?కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు? రూ. 546 కోట్లు, శ్రీకాకుళం-అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ - రూ. 1730 కోట్లు.శ్రీశైల మల్లిఖార్జునుడ్ని దర్శించిన ప్రధాని, సీఎంకర్నూలు విమానాశ్రయం నుంచి శ్రీశైల క్షేత్రానికి హెలికాప్టర్ లో వెళ్లిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న శక్తిపీఠంలోని భ్రమరాంబ అమ్మవారిని దర్శించి.. వేదపండితుల ఆశీర్వచనాలను తీసుకున్నారు. శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లిన ప్రధాని మోదీ సహా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. స్ఫూర్తి కేంద్రంలోని హాల్, ధాన్య మందిరాన్ని ప్రధాని సందర్శించారు.




అమరావతి, అక్టోబర్ 16: మద్యం కేసులో నిందితుడు, వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతించాలని దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో గురువారం వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్‌పై తీర్పును శుక్రవారం వెలువరిస్తామని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డి ఇటీవల బెయిల్‌పై రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన సంగతి తెలిసిందే.అక్టోబర్ 26వ తేదీన అమెరికా వెళ్ళే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో మిథున్ రెడ్డి పేరు ఉన్న విషయం విదితమే. అయితే అక్టోబర్ 20వ తేదీన న్యూయార్క్ వెళ్లేందుకు తనను అనుమతించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. మద్యం కేసులో అరెస్టయిన సందర్భంగా ఆయన పాస్ పోర్టును సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ నేపథ్యంలో తనకు పాస్ పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని కోరుతూ.. ఇటీవల ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మిథున్ రెడ్డికి పాస్‌పోర్ట్ అందజేయాలంటూ సిట్ అధికారులను కోర్టు ఆదేశించింది. అలాగే తనపై ఉన్న లుక్ ఔట్ సర్క్యులర్ రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మిథున్ రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు.ఐక్యరాజ్య సమితికి వెళ్లే భారత పార్లమెంట్ సభ్యుల బృందంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి చోటు దక్కింది. బీజేపీ ఎంపీ పురందేశ్వరి నాయకత్వంలో ఈ ప్రతినిధి బృందం అక్టోబర్ 27 నుంచి జరగనున్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్‌కు హాజరుకానుంది. ఈ నేపథ్యంలో తనకు పాస్ట్ పోర్టు అందజేయాలంటూ ఎంపీ మిథున్ రెడ్డి.. ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఈ సమావేశాలు సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. కానీ ఈ పార్లమెంటరీ బృందం అక్టోబర్27 నుంచి ప్రారంభమయ్యే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటుంది. అందుకోసం ముందుగానే ఈ బృందం అమెరికా వెళ్తోంది.2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. దీంతో వైఎస్ జగన్.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే అప్పటి వరకు ఉన్న మద్యం బ్రాండ్లను పక్కన పెట్టి కొత్త మద్యం బ్రాండ్లను మార్కెట్లో విడుదల చేశారు. ఇక ఈ మద్యం లావాదేవీలు ఎక్కడ ఆన్ లైన్‌లో జరగ లేదు. అదీకాక ఈ మద్యం బ్రాండ్లు తాగి వందలాది మంది మరణించారు. వేలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు.ఇక 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ఈ మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో రూ. 3, 500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు సిట్ నిర్ధారించింది. ఈ మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉన్న పలువురు ప్రముఖులను సైతం సిట్ అరెస్ట్ చేసింది. ఆ జాబితాలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి సైతం ఉన్నారు.




కర్నూలు, అక్టోబరు16 : దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని ఓ నిజమైన కర్మయోగిగా చూస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. ధర్మాన్ని పాటిస్తూ కర్మను పాటించే నాయకుడు మోదీ అని ప్రశంసించారు. కర్నూలు జిల్లాలోని నన్నూరులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్' బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు.మోదీ దేశాన్ని మాత్రమే కాదని.. రెండు తరాలను నడుపుతున్నారని కొనియాడారు. దేశం తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్‌ని మోదీ తీసుకువచ్చారని కీర్తించారు. కూటమి 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తట్టుకుని మనం నిలబడాలని సూచించారు. మోదీ కేవలం ప్రభుత్వాన్ని మాత్రమే కొనసాగించడం లేదని.. రెండు, మూడు తరాల ప్రజలకు దిశా నిర్దేశం చేస్తున్నారని కొనియాడారు పవన్ కల్యాణ్.ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెడుతున్నారని ప్రశంసించారు. గూగుల్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టులు దేశానికి ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కి వచ్చాయని ఉద్ఘాటించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాతో సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గటంతో ప్రజలు ఆదా చేసుకోగలుగుతారని వివరించారు. కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్ల పాటు అధికారంలో ఉండాలని ఆకాంక్షించారు. పెట్టుబడులు పరిశ్రమల నమ్మకాన్ని సడలించకుండా అంతా కలిసి ఉండి స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు

## ప్రధాని మోదీకి ఓర్వకల్ ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం







కర్నూలు, అక్టోబర్ 16 (శ్రీచక్ర): నన్నూరు బహిరంగ సభ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కి చేరుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి స్వాగతం పలుకుతున్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లాకలెక్టర్ డా.ఏ.సిరితదితరులు.ప్రధానమంత్రివెంటరాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారు.

## కోర్టు ఆదేశాలను ఖాతరు చేయలేదని జిల్లా ఎస్పీకి వారంటు

కర్నూలు లీగల్, అక్టోబర్ 16 (శ్రీ చక్ర ): ఓ సివిల్ కేసులో కోర్టు ద్వారా అందిన సమను(నోటీసు) తీసుకొని, అందుకు సంబంధించిన పత్రాలు తీసుకొని రాకపోవడమేగాక, న్యాయస్థానానికి ఎలాంటి సమాధానం ఇవ్వనందున కర్నూలు జిల్లా పోలీసు అధికారి (ఎస్పీ)ని కోర్టుకు ప్రత్యక్షంగా హాజరై సమాధానం ఇవ్వాలని కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి ఆదేశాలు జారీ చేస్తు ఎస్పికి బెయిలబుల్ వారంటు జారీ చేసింది. . IA 321/25 In IA 112/2021 in sop 58/2012లో తన తండ్రి పి.రహింఖాన్ మరణ ప్రయోజనాలు ఎంత వస్తుందో రికార్డు పరంగా తెలపాలని కోరుతూ న్యాయస్థానం ద్వారా కోరారు. పలుమార్లు ప్రభుత్వన్యాయవాది రికార్డ్స్ పంపాలని సంబంధిత సెక్షన్ అధికారులను కోరినా స్పందించక పోవడంతో చివరకు న్యాయస్థానం ఎస్పీకి బెయిలబుల్ వారంటు జారి చేసింది న్యాయవాదులు బ.షాషావలి, అరియ ఫర్వీన్ కేసు దాఖలు చేయగా కోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

## రాఘవుడి సన్నిధిలో ఏపీ విద్యుత్ శాఖ మంత్రి, టిడిపి ఎమ్మెల్యేలు





మంత్రాలయం , అక్టోబర్ 16,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఏపీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎమ్మెల్యే జనార్దన్ రావు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, తణుకు ఎమ్మెల్యే ఆరమిల్లి రాధాకృష్ణ , రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తదితరులు గురువారం మంత్రాలయం కు వచ్చారు. వారికి మంత్రాలయం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి, మంచాల సొసైటీ సింగిల్ విండో చైర్మన్ ఎన్. రామకృష్ణారెడ్డి, తెదేపా యువ నాయకుడు ఎన్. రాకేష్ రెడ్డి, నాయకులు పవన్ కుమార్ ఎంపీటీసీ బోయ వెంకటేష్ లు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మఠం చేరుకున్న వీరికి మఠం అధికారులు పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వారికి మఠం అర్చకులు శేషవస్త్రం కప్పి ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం మృతిక బృందావన పల్లకి సేవలో పాల్గొన్నారు. అక్కడినుంచి అబౌడే వసతి గృహానికి చేరుకొని అక్కడి నుంచి కర్నూలుకు బయలుదేరి ప్రధానమంత్రి మోడీ సభకు వెళ్లారు. వారి వెంట మాధవరం ఎస్ఐ విజయకుమార్ , టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ప్రధాని మోదీ

### ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు









శ్రీశైలం, అక్టోబర్ 16 (శ్రీచక్ర): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భ్రమరాంబ గెస్ట్ హౌస్ నుండి బయలుదేరి గురువారం నంది మండపం సర్కిల్ ద్వారా దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వైపు పయనమయ్యారు. నంది మండపం సర్కిల్ నుండి గంగాధర మండపం వరకు మార్గమంతా దాదాపు 8,000 మంది శివసేవకులు కాషాయ వస్త్రధారణలో నిలబడి హర హర మహాదేవ అంటూ ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికారు. దేవస్థానం ప్రధాన ద్వారం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గార్లకు విభూతి, కుంకుమ ధరింపజేసి ప్రదక్షిణాకార మార్గంలో ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు. అనంతరం మొదట ధ్వజస్తంభ నమస్కారం, శివ సంకల్పం, అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. తరువాత మూలవిరాట్ శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి ఏకవార రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, మహా మంగళ హారతి, మంత్రపుష్పాలతో భక్తిశ్రద్ధలతో దర్శనం చేశారు. తదుపరి నందీశ్వర దర్శనం చేసి, అర్చకులచే స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రసిద్ధి చెందిన మల్లికాగుండం వద్ద శ్రీ స్వామివారి గర్భాలయ శిఖర దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత ప్రధానమంత్రి గారు శ్రీ భ్రమరాంబ అమ్మవారి ముఖ మండపంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీ చక్రమునకు ఖడ్గమాలతో కుంకుమార్చన నిర్వహించి, షోడశోపచార పూజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం అమ్మవారి హారతి స్వీకరించారు. తరువాత వేదాశీర్వచన మండపంలో వేద పండితులు చతుర్వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి తీర్థప్రసాదాలను ప్రధానమంత్రి గారికి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి శ్రీ స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు మరియు శేష వస్త్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భారత ప్రధానమంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ , అడిషనల్ ఐజి ఆకే రవి కృష్ణ, పోలీసు ఉన్నతాధికారి అధి రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈఓ శ్రీనివాసులు తదితర అధికారులు ప్రధానమంత్రిని అనుసరించి పాల్గొన్నారు.

## డిఎన్ఆర్ సైన్స్( ఏ ఐ డి ఎస్ )విభాగ అధిపతి కె. సూర్య రాంప్రసాద్ ప్రతిష్టాత్మకమైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



భీమవరం అక్టోబర్ 16 శ్రీచక్ర. భీమవరండా. సర్వేపల్లి రాధాకృష్ణ అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఏఐడీఎస్ విభాగాధిపతి స్థానిక డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రతిష్టను ఇనుమడింపజేస్తూ, ఆ కళాశాలకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ డేటా సైన్స్( ఏ ఐ డి ఎస్ )విభాగ అధిపతి కె. సూర్య రాంప్రసాద్ ప్రతిష్టాత్మకమైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు - 2025ను అందుకున్నారు. ఈ శుభ సందర్భాన్ని కళాశాల సెక్రటరీ డ కరెస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు) తెలియజేశారు. సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీ సంస్థ ఈ అవార్డుల ప్రదానోత్సవాన్ని విజయవాడలోని హోటల్ మిస్వారా గ్రౌండ్స్లో ఘనంగా నిర్వహించింది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచే కాక, పలు దేశాల నుంచి సుమారు 200 మంది ప్రొఫెసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కె. సూర్య రాంప్రసాద్ ఈ అవార్డును భారత ప్రభుత్వ ఏఐసీటీఈ యొక్క చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ మరియు విద్యా మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ ఏఐ సీఈఓ (ఏఐ సీఈఓ) డా. బుద్ధ చంద్రశేఖర్ ఆంధ్ర రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. విజయభాస్కర్ గార్ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ డ కరెస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణ రాజు అవార్డు గ్రహీతను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు పాండురంగరాజు కూడా అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. అంజన్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ, తమ కళాశాలకు ఈ అవార్డు లభించడం ఎంతో గర్వకారణమని, ఇది కళాశాలలో పాటిస్తున్న ఉన్నత ప్రమాణాలకు నిదర్శనమని అన్నారు. కళాశాల డీన్స్, వివిధ విభాగాల అధిపతులు, వైస్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం మొత్తం కె. సూర్య రాంప్రసాద్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలోస్వదేశీ ఉత్పత్తుల పై అవగాహన ర్యాలీ






భీమవరం అక్టోబర్ 16 శ్రీ చక్ర. ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులచే భీమవరం ప్రకాశం చౌక్ అల్లూరి సీతారామరాజు విగ్రహం నందు మొదలుకొని జువ్వలపాలెం రోడ్ లోని ఎస్ ఆర్ నగర్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు స్వదేశీ ఉత్పత్తుల మీద అవగాహన కలిగేటట్లు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం సాగి రామకృష్ణ రాజు ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో సెమినార్ హాల్ నందు విద్యార్థినీ విద్యార్థులుతో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ టి ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె మురళీకృష్ణమరాజు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు కళాశాల మెకానికల్ డిపార్ట్మెంట్ డాక్టర్ కె బ్రహ్మ రాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణ చైతన్య కళాశాల అధ్యాపకులు మరియు డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ పాల్గొని సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సు నందు అఖిల భారత స్వదేశీ జాగరన్ సహ సంఘటక్ మాన్యశ్రీ సతీష్ కుమార్ జి. స్వ క్షేత్ర సంయోజక్ డాక్టర్ లింగమూర్తి, విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి దేశ గురించి ఆలోచన విధానం, స్వదేశీ వస్తువులు వాడటం వల్ల దేశ ఆర్థిక పురోగ ప్రతి భారతీయుడు స్వావలంబనతో ముందుకు సాగితే దేశం ఆత్మ నీర్బర్ భారత్ ప్రస్తుతం మన దేశ స్థితిగతుల గురించి భారతదేశ చరిత్ర గురించి చెబుతూ మ నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులను ప్రోత్సహించం నాలుగు గంటల నుంచి 5:30 గంటల వరకు స్థానిక వర్తక సంఘాల ప్రతిని సమావేశం నిర్వహించడం జరిగింది. స్వదేశీ జాగరణ ంచ్ ప్రాంత సహస సంం రాజేష్ జి పశ్చిమగోదావరి జిల్లా సంయోజక్ వేమిరెడ్డి హరికృష్ణ ఇతర స్వదేశీ ప్రతినిధులు ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కర్నూలు సభలో వరాల జల్లు కురిపించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధన్యవాదాలు తెలిపిన బిజెపి పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు



మార్కాపురం అక్టోబర్ 16 శ్రీ చక్ర మార్కాపురం మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రదేశ్ కి విచ్చేసి కర్నూల్ లో జరిగిన బహిరంగ సభ ద్వారా 13429 కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు చేసి జాతికి అంకితం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తరఫున నరేంద్ర మోడీ గకి ధన్యవాదాలు తెలుపుతున్నాం ఈ సందర్భంగా మార్కాపురం పట్టణ అధ్యక్షులు పాదర్తిఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఎన్డీఏ గవర్నమెంట్ కి ఘనంగా ధన్యవాదాలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో కర్నూల్ లో 2886 కోట్లతో విద్యుత్ ప్రాజెక్టులు కర్నూలు జిల్లా ఓర్వకల్లు లో 2786 కోట్ల పారిశ్రామిక కేంద్రం కడప జిల్లా కొప్పర్తిలో 2136 కోట్ల పారిశ్రామిక కేంద్రం, 677 కోట్లతో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులు, 964 కోట్లతో చేపడుతున్న సబ్బవరం షీలా నగర్ రోడ్డు మరియు అనేక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు సతీష్ కుమార్ ,రామకృష్ణ ఉపాధ్యక్షులు శివప్రసాద్, నాగరాజు నవీన్ చక్రి రమణ తదితరులు పాల్గొన్నారు

## అక్టోబర్ 18న కోటవురట్లలో హోం మంత్రి కోటి 45 లక్షల తో రోడ్డు శంకుస్థాపన

కోటవురట్ల, అక్టోబర్ 16(శ్రీ చక్ర):అక్టోబర్ 18వ తారీఖున హోమ్ మంత్రి అనిత కోటవురట్ల మండల పర్యటన మండలంలో ఆర్ అండ్ బి రోడ్లు లింగాపురం సెంటర్ నుంచి 73 లక్షలు తిమ్మాపురం నుంచి నీలుగుంట వరకు ఒక కోటి 45 లక్షలు ఎండపల్లి నుంచి వేములపూడి వరకు కోటి 35 లక్షలతో తారు రోడ్లు వేయుటకు శంకుస్థాపన చేయుటకు విచ్చేయుచున్నారు. ఈ పర్యటన కోసం శిలాపాలకాలు ఏర్పాటు చేయుటకు మండల పార్టీ అధ్యక్షులు లింగం నాయుడు ఆధ్వర్యంలో స్థలం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జానకి శ్రీను, పిఎసిఎస్ డైరెక్టర్ సుంకర బాబ్జి,మాజీ సర్పంచ్ నారాయణమూర్తి,యువ నాయకులు పెట్ల నరేష్,ఎండపల్లి చంటి తదితరులు పాల్గొన్నారు.



# రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపు పై అవగాహన ర్యాలీ



మార్కాపురం అక్టోబర్ 16 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ పన్నుల తగ్గింపుపై గురువారం భారీ అవగాహన ర్యాలీ జరిగింది. ఎస్వీకేపీ కాలేజీ నుండి సెవెన్ హిల్స్ వరకు వాహనాలతో నిర్వహించిన ఈ ర్యాలీకి ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సిటిఓ నరసింహారావు, ఆర్టీవో చందన, కందుల రామిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక చరిత్రలో మైలురాయిగా నిలిచాయని నరసింహారావు పేర్కొన్నారు. నిత్యావసరాలు, మందులపై జీరో జీఎస్టీ, వ్యవసాయ పరికరాలపై పన్ను తగ్గింపు వంటి నిర్ణయాలు ప్రజలకు ఉపశమనం కలిగించాయని అన్నారు.

## కర్నూలు సభలో వరాల జల్లు కురిపించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధన్యవాదాలు తెలిపిన బిజెపి నాయకులు



మార్కాపురం అక్టోబర్ 16 శ్రీ చక్ర మార్కాపురం మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రదేశ్ కి విచ్చేసి కర్నూల్ లో జరిగిన బహిరంగ సభ ద్వారా 13429 కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు చేసి జాతికి అంకితం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తరపున నరేంద్ర మోడీ గకి ధన్యవాదాలు తెలుపుతున్నాం ఈ సందర్భంగా మార్కాపురం పట్టణ అధ్యక్షులు పాదర్తిఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఎన్డీఏ గవర్నమెంట్ కి ఘనంగా ధన్యవాదాలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో కర్నూల్ లో 2886 కోట్లతో విద్యుత్ ప్రాజెక్టులు కర్నూలు జిల్లా ఓర్వకల్లు లో 2786 కోట్ల పారిశ్రామిక కేంద్రం కడప జిల్లా కొప్పర్తిలో 2136 కోట్ల పారిశ్రామిక కేంద్రం, 677 కోట్లతో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులు, 964 కోట్లతో చేపడుతున్న సబ్బవరం షీలా నగర్ రోడ్డు మరియు అనేక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు సతీష్ కుమార్ ,రామకృష్ణ ఉపాధ్యక్షులు శివప్రసాద్, నాగరాజు నవీన్ చక్రి రమణ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలు రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు.సయ్యద్ జావీద్ అన్వర్.**



మార్కాపురం అక్టోబర్ 16 శ్రీ చక్రమార్కాపురం.. పేద ప్రజలకు జీఎస్టీ తగ్గించామని కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా కర్నూలులో సభ ఏర్పాటు చేసి,ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించడం వల్ల రాష్ట్రానికి ఏమి ప్రయోజనం ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావిద్ అన్వర్ గురువారం న ఒక ప్రకటనలు ఎద్దేవా చేశారు..కాంగ్రెస్ నేత సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ ఇటువంటి పర్యటన వలన కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా కావడం తప్ప ప్రయోజనమేమీ లేదని తెలిపారు..నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇటువంటి తూతు మంత్రపు పర్యటనల వల్ల ఈ ప్రాంతానికి ఒరిగిందేమీ లేదని అన్నారు..సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు శ్రీశైలానికి వెళ్లడానికి కనీసం రైల్వే కనెక్టివిటీని కూడా కూటమి నాయకులు ఏర్పాటు చేయించకపోవడం ఈ ప్రాంత నాయకుల అసమర్థతకు నిదర్శనమన్నారు..కూటమి ప్రభుత్వం అభివృద్ధి పై దృష్టి సారించకుండా ప్రజలను మభ్యపెడుతూ చేసేది గోరింత అయితే ఆర్భాటం కొండంత చేసుకుంటూ కాలం వెళ్లబుచ్చుతుందన్నారు.. జీఎస్టీ వలన వసూలు చేసే ధనం ఎటువంటిఅభివృద్ధికార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారో ఎవరికి అంతుపట్టని విషయం అని అన్నారు..ఎన్డీఏ కూటమి పాలన వల్ల ఈ రాష్ట్రం అగమ్యగోచరంగా తయారయిందని పేర్కొన్నారు..

# వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా





మార్కాపురం అక్టోబర్ 16 శ్రీ చక్రమార్కాపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మండలం బోడపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు మరియు మాజీ ఎమ్మెల్యే జంకీ వెంకటరెడ్డి. గపాల్గొన్నారు.కోటి సంతకాల ప్రజా ఉద్యమం×ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు.

# మిర్జెపేట పాఠశాల: ప్రతిభకు పట్టం కట్టేదెవరు


## బురదలో మగ్గుతున్న భవిష్యత్ తరాలు



మార్కాపురం అక్టోబర్ 16 శ్రీ చక్రమార్కాపురం తర్లుపాడు మండలం, మిర్జెపేట: ఒకవైపు అద్భుతమైనప్రతిభతోఆకట్టుకుంటున్న విద్యార్థులు, మరోవైపు కనీస సౌకర్యాలు లేక బురదమయంగా మారిన పాఠశాల ప్రాంగణం. ఇది ప్రకాశం జిల్లా, తర్లుపాడు మండలం, మిర్జెపేట గ్రామంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాల దుస్థితికి అద్దం పడుతోంది. ఇక్కడి విద్యార్థులు 100 పద్యాలు, 100 మంది కౌరవుల పేర్లను సైతం అవలీలగా చెప్పగలరు. కానీ, వారి ప్రతిభను ప్రోత్సహించాల్సిన పాఠశాల వాతావరణం మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. చినుకు పడితే చాలు.. చెరువును తలపించే ప్రాంగణంపాఠశాల ఆవరణలో చిన్నపాటి వర్షం కురిసినా చాలు, ప్రాంగణమంతా బురదమయంగా మారుతోంది. వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక అక్కడే నిలిచిపోయి, దోమలకు నిలయంగా మారుతోంది. ఈ బురద నీటిలో నుంచే విద్యార్థులు, ఉపాధ్యాయులు తరగతి గదులకు వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు తరచూ అనారోగ్యాల బారిన పడుతున్నారని, ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాల భయంతోతల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు.ప్రతిభకు గుర్తింపు కరవుఒకవైపు ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. మిర్జెపేట పాఠశాల విద్యార్థులు తమ అసాధారణ జ్ఞాపకశక్తితో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. సరైన ప్రోత్సాహం, మెరుగైన వసతులు కల్పిస్తేవీరుభవిష్యత్తులో ఉన్నతశిఖరాలను అధిరోహించగలరనడంలో సందేహం లేదు. అయితే, ప్రస్తుతం పాఠశాలలో నెలకొన్న పరిస్థితులు వారి విద్యాభ్యాసానికి ఆటంకంగా మారాయి.అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల ఆగ్రహంఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రాంగణంలో మట్టిని చదును చేసి, నీరు నిలవకుండా చర్యలుతీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఈ ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరుగైన, పరిశుభ్రమైన విద్యా వాతావరణాన్ని అందించాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేనిపక్షంలో, ఈ బురదలో మగ్గుతున్నది కేవలం పాఠశాల ప్రాంగణం మాత్రమే కాదు, ఎందరో విద్యార్థుల భవిష్యత్తు కూడా అని వారు హెచ్చరిస్తున్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా మోడరన్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరణ.

రామచంద్రపురం, అక్టోబర్ 16( శ్రీచక్ర)మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు ఆధ్వర్యంలో త్వరలో కార్యరూపం దాల్చనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ లోగోను జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి, జి. వి. రావు హ్యూమానిటీ క్లబ్ విధివిధానాలు వివరించారు. అన్నార్థులకు మోడరన్ ఫ్యామిలీ సహకారంతో ఆహారాన్ని అందజేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు రావు వివరించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ... మోడరన్ ఫౌండేషన్ కి అనుబంధంగా యూనివర్సల్ సింగల్ ఫ్యామిలీ అనే భావనతో మోడరన్ హ్యూమానిటీ క్లబ్ కి శ్రీకారం చుట్టామని రావు పేర్కొన్నారు. మోడరన్ పూర్వ విద్యార్థులు,ప్రస్తుత విద్యార్థులు, ఉద్యోగులు,శ్రేయోభిలాషులు, సన్నిహితుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. ఆకలితో అలమటించే వారికి ఆహారాన్ని అందజేయడమే హ్యూమానిటీ క్లబ్ లక్ష్యమని తెలిపారు. నేటికీ ప్రపంచవ్యాప్తంగా 68 కోట్ల మంది పస్తులు ఉంటున్నారని రావు ఆవేదన వ్యక్తం చేశారు. 127 దేశాల ఆకలి సూచి పరిగణన లోకి తీసుకుంటే మన దేశం కూడా 105వ స్థానంలో ఉండటం బాధాకరమైన విషయం అన్నారు. తన వంతు బాధ్యతగా మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ప్రారంభించాలని ఆలోచన వచ్చిందని పేర్కొన్నారు.2028 సంవత్సరం నాటికీ పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమం కార్యరూపం దాల్చే అవకాశం ఉందన్నారు. కార్యాచరణలో భాగంగా 30 మంది ఫ్యామిలీలు ఒక యూనిట్ గా, పది యూనిట్లు ఒక డివిజన్ గా, పది డివిజన్ లు ఒక జోన్ గా, పది జోన్లు ఒక రీజియన్ గా, అలాగే పది రీజియన్లు స్టేట్ వింగ్ గా రూపొందించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ హ్యూమానిటీ క్లబ్ ద్వారా రోజుకు పదివేల మంది అన్నార్థులకు ఆకలి తీర్చడం సంకల్పంగా పెట్టుకున్నామన్నారు.హ్యూమానిటీ క్లబ్ సభ్యులు ఎటువంటి సభ్యత రుసుము చెల్లించనవసరం లేదని పేర్కొన్నారు. కేవలం తమ పరిధిలో ఆకలిగా ఉన్న వారిని గుర్తించి వారికి ఆహారాన్ని అందజేయటమే వారి విధి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం 2028 నుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందని రావు తన మనసులో మాట వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమానికి మోడరన్ విద్యాసంస్థల తో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం రావు చేపట్టనున్న హ్యూమానిటేరియన్ క్లబ్బు ప్రతిపాదనను కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అభినందించారు .భవిష్యత్తులో ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం కావాలని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జి. వి.రావు పలువురికి ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు.



# త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

## డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ కు సంత వేలూరు హరిజనవాడ వాసుల విజ్ఞప్తి.



వరదయ్యపాలెం,అక్టోబర్ 16(శ్రీచక్ర):వరదయ్యపాలెం మండలం నందు,సంతవేలూరు గ్రామంలోని హరిజనవాడ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యపై డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు ఢిల్లీ ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు డిప్యూటీ ఎంపీడీఓను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ప్రజలు మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా హరిజనవాడలో త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,వివరించారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని కోరారు.వినతిపత్రం స్వీకరించిన డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ వెంటనే స్పందించి, సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. గ్రామానికి వెళ్లి బోర్లు, పైపులైన్ స్థితి, నీటి నిల్వ ట్యాంకులు పరిశీలించిన ఆయన,త్రాగునీటి సరఫరా పునరుద్ధరణకు గ్రామ కార్యదర్శికి తక్షణ చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.సంతవేలూరు సచివాలయంను సందర్శించి, రికార్డు లను పరిశీలించి, సిబ్బంది కి పలు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.ప్రజలు అధికారుల తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు.

# సూపర్ జీఎస్టీ,సూపర్ సేవింగ్ పై అవగాహన ర్యాలీ....






జీలుగుమిల్లి అక్టోబర్ 16 (శ్రీ చక్ర ) జీలుగుమిల్లి జాతీయ రహదారిపై సూపర్ సేవింగ్స్ సూపర్ జిఎస్టి అనే నినాదంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో పలు వాహనాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పేద,మధ్యతరగతి వర్గాలకు,వ్యవసాయ, విద్యా వ్యాపార రంగానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని దీని పై ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పోలవరం ఎమ్మెల్యే బాలరాజు చేతుల మీదుగా ర్యాలీని ప్రారంభించారు.అనంతరం ఆర్టీఏ అధికారి ఎస్. రంగ నాయకులు మాట్లాడుతూ గత నెల 24 నుండి ఈ నెల 19 వరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహిస్తున్నామని చిన్న వాహనాలు ట్రాక్టర్ల, కారులకు గతంలో 28% ఉన్న జీఎస్టీ ని 12% కి తగ్గించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో జీఎస్టీ స్టేట్ ఉప కమిషనర్ రసజ్ఞ,టిడిపి, జనసేన, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు, ఎన్ సాయి వి.రాము, జి.రాంబాబు,ఎంపిటిసి నాలి.శ్రీను,కూటమి నాయకులు పాల్గొన్నారు..

# అనుమతులు లేకుండా దీపావళి సామ్రాగ్రి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

జీలుగుమిల్లి సెప్టెంబర్ 16 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జిలుగుమిల్లి మండలం దర్భ గూడెం గ్రామంలో కంచర్ల సుబ్బారావు అని వ్యక్తి ఫైర్ క్రాకర్స్ ను అక్రమ నిల్వలు ఉంచి అమ్మడానికి సిద్ధంగా షాపులో పెట్టుకొని రహస్యంగా అమ్ముతుండగా పట్టుకోవడం జరిగింది . దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. అలాగే మండలంలోని అనుమతులు లేకుండా దీపావళి సామాగ్రిని విక్రయిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



## పొలంబడి ద్వారా వ్యవసాయ సాగులో మెలుకువలు:వ్యవసాయ అధికారి అశోక్



కాజులూరు, అక్టోబర్ 16( శ్రీచక్ర)విత్తనం నాటిన నాటి నుండి కోతకు వచ్చే వరకు 14 వారాలపాటు నిర్వహించే పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయం సాగులో మేలుకువలు, పద్ధతులు తెలుసుకుని అధిక దిగులు పొందుతున్నారని కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారంకాజులూరు మండలం తర్లంపూడి గ్రామంలో మేలైన వ్యవసాయ పద్ధతులు పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వి .అశోక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యంగా విత్తనం నుండి కోత వరకు క్రమం తప్పకుండా 14 వారాలు నిర్వహించడం జరుగుతుందని అశోక్ తెలియజేశారు. ఈ పొలంబడి ద్వారా మేలైన వ్యవసాయ పద్ధతులను అనుసరించి సాగు మెలకువలతో వ్యవసాయం చేసే విధంగా రైతులను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా పదవవారం వ్యవసాయ అధికారి అశోక్ వరిలో ఆశించేటువంటి బ్యాక్టీరియా ఎండాకు తెగులు (బి ఎల్ బి) వ్యాప్తికి సంబంధించి అనుకూల పరిస్థితులు , తెగులు లక్షణాలు , నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించి వివరించారు . ఈఎండాకు తెగులు అనేది ముఖ్యంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు ఉన్నప్పుడు , వాతావరణంలో అధిక తేమ శాతం , మోతాదుకి మించి యూరియా వాడడం కారణంగా ఎక్కువగా ఈ తెగులు వ్యాపిస్తుందనీ నివారణకు ముందు జాగ్రత్తగా సూడోమోనాస్ ను 10 గ్రాములు ఒక కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి , అంతేకాకుండా స్టెప్టోమైసిన్ సల్ఫేట్ + టెట్రా సైక్లిన్ హైడ్రోక్లోరైడ్ (ప్లాంటోమైసిన్) ను రెండు గ్రాములు చొప్పున లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను. రైతులు వరిలో పాటించాల్సినటువంటి నీటి యాజమాన్య పద్ధతులను విపులంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అయిన శ్రీనివాస్ , ప్రశాంత్, వ్యవసాయ సహాయకులు ప్రసాద్ మరియు స్థానిక ఎంపీటీసీ గొల్లపల్లి సింహాద్రి మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకట్రావు ,రైతులు జక్కయ్య తాతారావు , కోడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరా నిలుపుదల.



రామచంద్రపురం, అక్టోబర్ 16( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో 18 వ తేదీన శనివారం ఉదయం 08.30 గంటలు నుండి12.00 గంటల వరకు 33/11 కవి ఆర్ సి పి టౌన్ సబ్ స్టేషన్ లో మెయింటన్స్ వర్క్ ( ఎబిఎస్ రిపేర్ వర్క్ ) కారణంగా 11 కేళి సిపిఎం టౌన్ -1,2,3, చెల్లూరు ఫీడర్, ఓదురు ఫీడర్ లో విద్యుత్ అంతరాయము కలుగునని డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కే.రత్నాలరావు తెలియజేసారు.విద్యుత్ సరఫరా నిలిపివేసిన ప్రాంతంలో రామచంద్రపురం టౌన్ ముచ్చిమిల్ రోడ్డు, విఎస్ఎం కాలేజ్, రత్నంపేట ముచ్చిమిల్లి,స్టిల్ వాల్ స్ట్రీట్, అంకం వారిస్ట్రీట్, గుబ్బల వారి పేట, మార్కెట్ సెంటర్,స్టేట్ బ్యాంక్ స్ట్రీట్ మున్సిపల్ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్,జూనియర్ కాలేజ్, శ్రీ రామపేట చప్పిడివారు సావరం, లలిత నగర్, లైన్స్ కళ్యాణమండపం ఎల్ఐసి ఆఫీస్, ముచ్చిమిల్లి, ఆదర్శ హాస్పిటల్ స్ట్రీట్ జీవి కేవీఎం స్కూల్ ఆర్డిఓ ఆఫీస్ హౌసింగ్ బోర్డ్ విద్యుత్ నగర్ మరియు నూకమిల్లి నరసరావుపేట ఓదఃరు, చోడవరం ఆక్వా సర్వీసులు ఈ ప్రాంతంలో విద్యుత్తు నిలిపివేయబడునన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన అన్నారు .

## క్యాట్ ఒలింపియాడ్లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

రామచంద్రపురం, అక్టోబర్ 16 (శ్రీచక్ర)ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్యాట్ ఒలింపియాడ్(నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) పోటీ పరీక్షలో స్థానిక రామచంద్రపురం శ్రీ చైతన్య స్కూల్ సి బ్యాచ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి 27 మంది విద్యార్థులు రెండవ దశ పోటీ పరీక్షకు ఎంపికయ్యారని స్కూల్ ప్రిన్సిపాల్ కె .రాము తెలియజేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ మ్యాథ్స్ లో 10,ఫిజిక్స్ లో 3 మరియు కెమిస్ట్రీ లో 14 మంది విద్యార్థులు రెండవ దశ పోటీ పరీక్షకు హాజరవుతారని తెలిజేశారు. రెండవ దశ కు అర్హత సాధించిన విద్యార్థులను అభినందిస్తూనవంబర్ లో జరిగే రెండవ దశకు బాగా ప్రిపేర్ కావాలని రీజినల్ ఇన్చార్జి నరేష్ అన్నారు.తమ పాఠశాలలో ఇస్తున్న ఐఐటి శిక్షణ వలన తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉంటున్నారని ఎగ్జిక్యూటివ్ ఏ జి మ్ సురేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.ఎంపికైన విద్యార్థులను,శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు మరియు సహకరించిన తల్లి దండ్రుల కు అభినందనలు తెలియజేశారు.




## జీఎస్టీ ఫలాలు ప్రతి ఒక్కరికి చేరాలి జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన అవసరం




రామచంద్రపురం, అక్టోబర్ 16 (శ్రీచక్ర)ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణల ప్రతిఫలాలు ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా విస్తృతమైన ప్రచారం చేస్తున్నట్లు స్టేట్ జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన జీఎస్టీ తగ్గింపు అవగాహన సమావేశం లో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక దేశం ఒక పన్ను నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టి తగ్గింపు సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారస్తులకు మేలు జరిగేలా జిఎస్టి సంస్కరణలు చేశారన్నారు. గతంలో 4 స్లాబులుగా ఉన్న జీఎస్టీ ను 2 స్లాబ్ లుగా సంస్కరించి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా జిఎస్టి ఉందన్నారు. సూపర్ జిఎస్టి -సూపర్ సేవింగ్స్ పట్ల అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రభుత్వం అవగాహన సదస్సులు, ఇంటింట ప్రచారం, ర్యాలీలు నిర్వహిస్తుందన్నారు. అంతిమంగా జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు కలిగే లాభాలను, చేకూరే ప్రయోజనాలను తెలియజేయడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో ఒక నూతన అధ్యయమని పేర్కొన్నారు. విద్యా, వైద్యం కు సంబంధించిన వస్తువులపై పూర్తి రాయితీ ఇచ్చిందన్నారు. భవన నిర్మాణ రంగం, వ్యవసాయ యంత్రాలు, ఆక్వా కల్చర్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గించి నూతన జిఎస్టి 2.0 అమలు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, ఆటో యూనియన్ల గౌరవ అధ్యక్షుడు కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు కడియాల రాఘవన్, మేడిశెట్టి శేషారావు, మేడిశెట్టి సూర్యనారాయణ, దొమ్మలపాటి విజయలక్ష్మి, ఆటో యూనియన్ నాయకులు, ఓనర్లు, డ్రైవర్లు, మినీ గూడ్స్ వెహికల్స్ నాయకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపార వర్గాల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ రైతులకు వారంలో పేమెంట్స్ చెల్లించాలి..ఆంధ్రప్రదే శ్ రైతు సంఘం డిమాండ్..



జీలుగుమిల్లి అక్టోబర్ 16 (శ్రీ చక్ర )ఆయిల్ పామ్ రైతులు గెలలు తోలిన వారంలో పేమెంట్స్ చెల్లించాలని, కాటాల వద్ద గెలలు ఏరివేత ఆపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.గురు వారం దర్భ గూడెం గ్రామంలో పర్యటించి ఆయిల్ పామ్ తోటల్లో గెలలు పరిశీలించి రైతులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సిరి బత్తుల సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, మండల అధ్యక్షులు దాసరి జానకిరామరెడ్డి మాట్లాడారు.రైతులు పామాయిల్ గెలలు తోలిన 15 రోజులు వరకు పేమెంట్స్ చెల్లించడం లేదని ఫలితంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. నవభారత్ ఫ్యాక్టరీ పరిధిలో గెలలు తోలిన మరుసటి రోజు పేమెంట్స్ చెల్లించాలంటే టన్నుకు వంద రూపాయలు వసూలు చేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉ ద్యాన శాఖ జోక్యం చేసుకుని అన్ని ఫ్యాక్టరీల పరిధిలో వారం రోజుల్లోపుగా రైతులకు పేమెంట్స్ చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. రైతులు తెచ్చిన పామాయిల్ గెలలను పచ్చి గెలల పేరుతో కాటాల వద్ద అన్ని ఫ్యాక్టరీలో యాజమాన్యాలు గెలలు ఏరి వేయడం ఆపాలని కోరారు. ఈనెల 30,31 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పరకాల లక్ష్యం ఏమిటీ

విజయవాడ, అక్టోబరు 16 ఒకప్పుడు చంద్రబాబుకు అత్యంత నమ్మకమైన మిత్రుడిగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగిస్తున్నాయి. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పరకాల ప్రభాకర్ చంద్రబాబు ప్రభుత్వంలో కీలకంగానే ఉన్నారు. సలహాదారుగా పనిచేశారు. తర్వాత ఆయన ఇక రాజకీయాలకు దూరమయ్యారు. కేవలం అప్పడప్పుడు విశ్లేషణలు మాత్రమే చేస్తున్నారు. పరకాల ప్రభాకర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భర్త. హైదరాబాద్ లో ఉన్న పరకాల ప్రభాకర్ ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అదీ గత ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను ఆయన ఎత్తి చూపారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో దేశంలో ఐదు కోట్ల ఓట్లు అదనంగా లెక్కింపులో రావడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా 174 నియోజకవర్గాల్లో ఓట్ల శాతం పోల్ అయిన దానికంటే పెరిగితే మిగిలిన చోట్ల ఓట్ల శాతం తగ్గిందంటూ పరకాల అన్నారు. గత ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా పోలయిన ఓట్ల కటే ఐదు కోట్ల ఓట్లు లెక్కింపులో అదనంగా వచ్చాయని ఆయన చెప్పడం మాట అటుంచితే ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల విషయాలను కూడా ప్రస్తావించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో 49 లక్షల ఓట్లు అదనంగా కౌంటింగ్ లోకి రావడాన్ని పరకాల ప్రభాకర్ చెప్పడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అందుకే గెలిచే వాళ్లు ఓడిపోయారు.. ఓడిపోయే వాళ్లు గెలిచారంటూ కామెంట్స్ చేశారు.గత ఎన్నికల్లో వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమిలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేనలకు అధికారం దక్కింది. ఈవీఎంలో జరిగిన లోపాల వల్లనే తమకు అన్యాయం జరిగిందంటూ ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ పదే పదే ఆరోపణలు చేస్తుంది. ఒంగోలులో పోటీ చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం న్యాయస్థానాన్ని ఆశ్రయించి తిరిగి లెక్కించాలని కోరారు. వైసీపీ నేతలకు కేవలం పదకొండు సీట్లకు మాత్రమే పరిమితం కావడంతో వారు విమర్శలకు దిగారు. ఇప్పుడు చంద్రబాబుకు ఒకనాడు సన్నిహితంగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలతో మరోసారి ఈ విషయం టాపిక్ గా మారింది. పరకాల ప్రభాకర్ వద్ద ఏ ఆధారాలున్నాయన్నది మాత్రం ఆయన స్పష్టంగా చెప్పకపోవడం విశేషం. ఫలితాలు తారుమారు కావడానికి అధిక ఓట్లు పోలవ్వడమే కారణమని పరకాల వ్యాఖ్యలలో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది.

## కొండకు ఢీకొన్న లారీ..

### డ్రైవర్ మృతి.. భారీగా ట్రాఫిక్ జామ్

గిద్దలూరు,ప్రకాశం జిల్లా గిద్దలూరు టు నంద్యాల హైవే ఘాటు రోడ్డులో కర్నూలు నుండి విజయవాడకు టీజీ వెంకటేష్ ఫ్యాక్టరీ నుండి కెమికల్ లోడుతో లారీ విజయవాడ బయలుదేరి వస్తుండగా గిద్దలూరు ఘాట్ రోడ్డు నందు మలుపు వద్ద గురువారం తెల్లవారం తెల్లవారుజామున లారీ అదుపుతప్పి కొండకు ఢీకొట్టింది. ఘటనలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ రోడ్డు కు అడ్డంగా నిలిచిపోయింది .గిద్దలూరు టు నంద్యాల కు వాహనాలు పోవడానికి వీలు లేకుండా లారీ ఉండడంతో సుమారు ఒక కిలోమీటర్ మేరకు వాహానాలు నంద్యాల వైపు గిద్దలూరు వైపు నిలిచిపోయాయి.

## దేవినాని అవినాష్ కు కలిసి రాని కాలమేనా

విజయవాడ, అక్టోబరు 16 వైసీపీకి చెందిన యువనేత దేవినేని అవినాష్ ఈసారి నియోజకవర్గం మార్చబోతున్నారు. దేవినేని నెహ్రూ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దేవినేని అవినాష్ ఇప్పటి వరకూ చట్టసభల్లో అడుగు పెట్టలేదు. ఒకప్పుడు విజయవాడ రాజకీయాలను ఒక ఊపు ఊపిన దేవినేని కుటుంబం ఇప్పుడు గెలుపు కోసం పరితపించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేవినేని నెహ్రూ విషయంలో అలా జరగలేదు. ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక పదవులు అనుభవించారు. దమ్మున్న నేతగా జనంలో ముద్ర పడ్డారు. కానీ ఆయన తనయుడు దేవినేని అవినాష్ కు మాత్రం రాజకీయాలు కలిసి రావడం లేదనే అనిపిస్తుంది. ఆయన గత కొన్ని ఎన్నికల నుంచి పోటీ చేయడం ఓటమి పాలు కావడం సాధారణంగా మారింది. దేవినేని నెహ్రూ జీవించి ఉన్న సమయంలోనే 2014లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2016 లో తన తండ్రి నెహ్రూతో కలసి దేవినేని అవినాష్ టీడీపీలో చేరారు. నాడు టిక్కెట్ దక్కకపోయినా రాష్ట్ర టీడీపీ యువత అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు నియమించారు. 2019 ఎన్నికల్లో గుడివాడ టిక్కెట్ దక్కింది. టీడీపీ నుంచి పోటీ చేసిన దేవినేని అవినాష్ నాటి ఎన్నికల్లో కొడాలి నాని చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత ఆయన అదే ఏడాది వైసీపీలో చేరారు. దేవినేని అవినాష్ ను విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇన్ ఛార్జిగా వైసీపీ అధినేత జగన్ నియమించారు. ఆ రకంగా టిక్కెట్ దక్కుతుందని ఆయన భావించారు.పెనమలూరు నుంచి... 2024 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా దేవినేని అవినాష్ పేరును ప్రకటించారు.కానీ ఆ ఎన్నికల్లో దేవినేని అవినాష్ తో పాటు వైసీపీ కూడా అధికారం కోల్పోయింది. దీంతో పాటు అనేక కేసులు దేవినేని అవినాష్ పై నమోదయ్యాయి. అదే సమయంలో తూర్పు నియోజకవర్గం కంటే తనకు పెనమలూరు నియోజకవర్గం బెటర్ అని పార్టీ అధినేత జగన్ కు చెప్పినట్లు తెలిసింది. పెనమలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. తన తండ్రి దేవినేని నెహ్రూ గతంలో కంకిపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో అక్కడ తనకు బలమైన ఓటు బ్యాంకు ఉందనినమ్ముతున్నారు.



మరి జగన్ పెనమలూరు విషయంలో దేవినేని అవినాష్ కోరికను తీరుస్తారా? లేదా? అన్నది చూడాలి.

## వైసీపీకి ఏమైంది...



విజయవాడ, అక్టోబరు 16, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసలు ఏం జరుగుతోంది? ఆ పార్టీ గత వైభవం దిశగా అడుగులు వేసే పరిస్థితి ఉందా? 2029 ఎన్నికల్లో సత్తా చాటే పరిస్థితి ఉందా? అసలు ఆ పార్టీలో ఏం జరుగుతోంది? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్షానికి పరిమితం అయింది. కానీ అనతి కాలంలోనే అధికార టిడిపికి చుక్కలు చూపించింది. కానీ ఇప్పుడు ఎందుకు ఆ పరిస్థితి లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలమైందా? లేకుంటే టీడీపీ కూటమి ప్రభుత్వం గుణపాఠం నేర్చుకుందా? దీనిపై బలమైన చర్చ నడుస్తోంది. అయితే అప్పటికి ఇప్పటికీ కేంద్రం వైఖరి మారింది. అదే తెలుగుదేశం కూటమికి ప్లస్సు అయ్యింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనస్ గా పరిణమించింది.2014లో ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉంది తెలుగుదేశం పార్టీ. అంతకుముందు బిజెపి వాజ్పేయి నేతృత్వంలో ఉండేది. ఆ తరువాత స్థానం లాల్ కృష్ణ అద్వానీ అలియాస్ ఎల్కే అద్వానీ ఉండేది. అప్పటికే చంద్రబాబు చతురత పనిచేసేది. మిగతా నేతలతో పోల్చుకుంటే చంద్రబాబు సీనియర్ కూడా. వయసు రీత్యా అటల్ బిహారీ వాజ్పేయి సీనియర్ కానీ.. క్షేత్రస్థాయిలోకి వచ్చేసరికి చంద్రబాబు అప్పటికే తనకు తాను నిరూపించుకున్నారు. ముఖ్యంగా నందమూరి తారక రామారావును అధికారానికి దూరం చేసి తాను సొంతం చేసుకున్నారు. అంతటి ప్రతికూల పరిస్థితుల్లో సైతం 1999 ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో గెలిచారు. అందుకే చంద్రబాబుకు వాజ్పేయి తో పాటు ఎల్కే అద్వానీ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. కానీ 2014లో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మరోసారి ఎన్డీఏకు దగ్గరయింది కానీ.. మునుపటి బిజెపి పెద్దల మాదిరిగా చంద్రబాబును నమ్మే స్థితి లేదు. దాని పర్యవసానం అనుభవించారు చంద్రబాబు. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకుని 2024 ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డి బిజెపిని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు చంద్రబాబు. అలా మూడు పార్టీల కలయికతో అద్భుత విజయం సొంతం చేసుకున్నారు. అయితే గత పరిస్థితుల దృష్ట్యా పవన్ కళ్యాణ్ బలమైన మద్దతుదారుడుగా మార్చుకున్నారు చంద్రబాబు. తద్వారా భారతీయ జనతా పార్టీని సైతం తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఎందుకంటే ఒక జాతీయ పార్టీగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన పార్టీకి ప్రజా వ్యతిరేకత అనేది సర్వసాధారణం. అదే సమయంలో మిత్రుల ద్వారా బలపడాలన్నది బిజెపి వ్యూహం. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో పరిమితంగా ఉంది మిత్రపక్షాల పాత్ర. అదే సమయం లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా పక్షం పెద్ద ప్రాంతీయ పార్టీలతో బలంగా ఉంది. అదే ఎన్డీఏ విషయంలో బిజెపి తర్వాత పెద్ద పార్టీగా టిడిపి ఉంది. అటు తరువాత నితీష్ నేతృత్వంలోని జెడియు, అకాలి దళ్, ఆపై దేవే గౌడ జెడిఎస్ ఉంది. అయితే ఉన్నంతలో తెలుగుదేశం పార్టీ సీనియర్. ✓ పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీకి భారతీయ జనతా పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది.అయితే బిజెపికి సిద్ధాంతపరంగా వ్యతిరేక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్. ఆ పార్టీ పరోక్ష మద్దతు కే తప్ప.. ప్రత్యక్షంగా ఇచ్చే మద్దతుకు ప్రజలు హర్షించరు. ఆ విషయం బిజెపికి తెలుసు.



# స్పోర్ట్స్ న్యూస్

## గొప్ప భారత ఆల్‌రౌండర్ కెరీర్‌ను నాశనం చేసి.. లైవ్‌లో జోక్స్ వేసిన మాజీ సెలెక్టర్!

రంజీ క్రికెట్‌లో మహారాష్ట్ర ఆల్‌రౌండర్ జలజ్ సక్సెనా గణంకాలను చూసి మాజీ చీఫ్ సెలెక్టర్ చేతన్ శర్మ, మాజీ సెలెక్టర్ సలీల్ అంకోలా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దేశవాళీ క్రికెట్‌లో ఇంత మెరుగ్గా రాణించినా.. టీమిండియా తరఫున ఆడే అవకాశం దక్కలేదా? అని వ్యాఖ్యానించారు. బుధవారం ప్రారంభమైన రంజీ ట్రోఫీ 2025 26 సీజన్‌లో భాగంగా కేరళ, మహారాష్ట్ర మధ్య జరిగిన మ్యాచ్‌కు ఈ ఇద్దరూ మాజీ సెలెక్టర్లు కామెంటేటర్లుగా వ్యవహరించారు. ఈ



మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన మహారాష్ట్ర 5 పరుగులకే 4 వికెట్లు కోల్పోగా.. 58 పరుగులకు 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. దాంతో జలజ్ సక్సెనా ఏడో బ్యాటర్‌గా మైదానంలోకి వచ్చాడు. ఈ క్రమంలో టీవీలో అతని గణంకాలు డిస్ ప్లే అయ్యాయి. దేశవాళీ క్రికెట్‌లో బ్యాటింగ్‌లో 7000 పైగా పరుగులు చేసిన జలజ్ సక్సెనా.. బౌలింగ్‌లో 450 ప్లస్ వికెట్లు తీసాడు. ఈ గణంకాలను చూసిన సలీల్ అంకోలా ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ.. ఇతనికి ఇప్పటి వరకు టీమిండియాలో ఆడే అవకాశం దక్కలేదా? అని అన్నాడు. వెంటనే చేతన్ శర్మ జోక్యం చేసుకొని 'సలీల్.. నువ్వు ఆశ్చర్యకరమైన అనే పదాన్ని వాడుతున్నావ్. కానీ మనమిద్దరం మాజీ సెలెక్టర్లం.'అని బదులిచ్చాడు. వెంటనే సలీల్ నవ్వుతూ.. 'నేను సెలెక్టర్ అయితే.. మీరు చీఫ్ సెలెక్టర్'అని బదులిచ్చాడు. దాంతో ఇద్దరూ నవ్వుకున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. ఈ ఇద్దరి మాజీ సెలెక్టర్లపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక గొప్ప ఆల్‌రౌండర్ కెరీర్‌ను నాశనం చేసి, నవ్వుకుంటారా? అని మండిపడుతున్నారు. 38 ఏళ్ల జలజ్ సక్సెనా.. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఆల్‌రౌండర్. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 7000 ప్లస్ పరుగులు, 450 ప్లస్ వికెట్లు తీసిన నాలుగో ప్లేయర్. అతని కన్నా ముందు కపిల్ దేవ్, మదన్ లాల్, రవీంద్ర జడేజా ఈ ఫీట్ సాధించారు. 2005లో తన ప్రయాణాన్ని ప్రారంభించిన జలజ్ సక్సెనా 150 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 7060 పరుగులు చేసి 484 వికెట్లు పడగొట్టాడు.

## రిటైర్మెంట్ ఊహాగానాలకు తెర: కింగ్ కోహ్లీ ప్రపంచ కప్ ప్లాన్స్ రివీల్!

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ భవిష్యత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు తెరదించుతూ మాజీ సహచర ఆటగాడు దినేష్ కార్తీక్ ఓ కీలక విషయాన్ని వెల్లడించారు. 2027లో జరగబోయే వన్డే ప్రపంచ కప్‌లో ఆడాలని కోహ్లీ గట్టిగా నిశ్చయించుకున్నాడని.. ప్రస్తుతం ఆయన శిక్షణలో ఇదే మొదటి ప్రాధాన్యత అని దినేష్ కార్తీక్ వెల్లడించారు. విరాట్ కోహ్లీ కేవలం వన్డే ఫార్మాట్లో మాత్రమే కొనసాగుతున్న నేపథ్యంలో 2027 ప్రపంచ కప్‌లో ఆడతాడా లేదా అనే ప్రశ్నలు అభిమానుల్లో, విశ్లేషకుల్లో బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ ఏడు నెలల విరామం తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌తో వన్డే ఫార్మాట్‌లోకి తిరిగి వస్తుండగా ఈ వార్త మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో దినేష్ కార్తీక్ మాట్లాడుతూ.. "అతను ప్రపంచ కప్‌లో ఆడాలని ఉవ్విళ్లూరుతున్నాడు. అదే అతనికి మొదటి ప్రాధాన్యత" అని స్పష్టం చేశారు.



సుదీర్ఘ విరామం సమయంలో విరాట్ కోహ్లీ తన ఫిట్‌నెస్‌ను, బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయలేదని కార్తీక్ తెలిపారు. "లండన్‌లో ఉన్నప్పుడు కూడా, సుదీర్ఘ విరామం తరువాత, అతను వారంకు రెండు నుంచి మూడు క్రికెట్ ప్రాక్టీస్ సెషన్లు సులభంగా చేస్తున్నాడని నాకు తెలుసు" అని కార్తీక్ పంచుకున్నారు. ప్రపంచ కప్‌లో ఆడాలనే కోహ్లీ అంకితభావం, కఠోర సాధన చూస్తుంటే అతను చాలా సీరియస్‌గా ఉన్నాడని కార్తీక్ స్పష్టం చేశారు. "ఇది అతను ప్రపంచ కప్ ఆడటానికి ఎంత సీరియస్‌గా ఉన్నాడో తెలియజేస్తుంది. అతను టీమ్‌లో ఉంటే, నాకు తెలిసి టెన్షన్ ఉండదు. ఎందుకంటే ఒత్తిడిలో ఎలా ఆడాలి, అత్యుత్తమ ప్రదర్శన ఎలా ఇవ్వాలో అతనికి తెలుసు. అతను దానిని పదే పదే చేసి చూపించాడు. కాబట్టి అతను మళ్లీ అదే చేస్తాడని నేను చాలా నమ్మకంతో ఉన్నాను" అని కార్తీక్ ధీమా వ్యక్తం చేశారు. దినేష్ కార్తీక్ చేసిన ఈ ప్రకటనతో దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే సంయుక్తంగా నిర్వహించబోయే 2027 వన్డే ప్రపంచ కప్ కోసం విరాట్ కోహ్లీ సన్నద్ధతపై ఏర్పడిన సందేహాలకు తాత్కాలికంగా తెరపడినట్టయింది. తన అద్భుతమైన ఫిట్‌నెస్, ఆటపై తిరుగులేని అంకితభావంతో, కింగ్ కోహ్లీ మరోసారి మెగా టోర్నమెంట్‌లో భారత్‌కు కీలకంగా మారడానికి సిద్ధమవుతున్నాడు.

## తొలి 6 ఇన్నింగ్స్‌ల్లో 5 డకౌట్లు.. 6 ఏళ్ల తర్వాత రెండో పరుగు!

శ్రీలంక మాజీ క్రికెటర్ మార్వన్ ఆటపట్టు జీవితం మనందరికీ ఒక పాఠం. కెరీర్‌లో ఎన్ని వైఫల్యాలు ఎదురైనా.. వెక్కిరింపులకు గురైనా పట్టు వదలుకుండా ఆట పట్టు అనుకున్నది సాధించాడు. 1990లో శ్రీలంక తరఫున తొలి టెస్ట్ మ్యాచ్ ఆడిన ఆటపట్టు తొలి రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ



డకౌటయ్యాడు. ఈ వైఫల్యంతో జట్టు నుంచి వేటుకు గురయ్యాడు. కానీ ఆటపట్టు ఏ మాత్రం నిరాశకు గురవ్వలేదు. నెట్స్‌లో గంటలకొద్దీ ప్రాక్టీస్ చేస్తూ.. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పరుగుల మోత మోగించాడు. దాంతో 21 నెలల సుదీర్ఘ విరామం తర్వాత అతనికి మళ్లీ శ్రీలంక జట్టులో అవకాశం దక్కింది. కానీ మళ్లీ అదే వైఫల్యం అతన్ని వెంటాడింది. రీఎంట్రీలో తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన ఆట పట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగు మాత్రమే చేశాడు. దాంతో మళ్లీ జట్టుకు దూరమయ్యాడు. అయినా అతను ఏ మాత్రం నిరాశ చెందకుండా మరింత పట్టుదలతో ప్రాక్టీస్ చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో మెరుగ్గా రాణించడంతో 17 నెలల సుదీర్ఘ విరామం తర్వాత అతనికి మళ్లీ శ్రీలంక తరఫున ఆడే అవకాశం వచ్చింది. ఈ సారి ఆటపట్టు ఖచ్చితంగా రాణిస్తాడని అంతా అనుకున్నారు. కానీ తొలి రెండు ఇన్నింగ్స్‌ల్లో ఆటపట్టు డకౌట్‌గా వెనుదిరిగాడు. అతని పేలవ ప్రదర్శనతో సెలెక్టర్లు కూడా విసిగిపోయారు. ఇతనికి బిగ్ మ్యాచ్ టెంపర్‌మెంట్ లేదని భావించారు. ఆట పట్టు స్థానంలో ఎవరూ ఉన్నా ఆటను వదిలేసి మరో కెరీర్‌ను ఎంచుకునేవారు. కానీ మార్వన్ ఆట పట్టు మాత్రం అలా చేయలేదు. క్రికెటర్‌గా సత్తా చాటాలనే తన లక్ష్యాన్ని వదిలేయలేదు. మరింత కష్టపడి ఆటను మెరుగుపర్చుకున్నాడు. మూడేళ్ల తర్వాత మళ్లీ అతనికి శ్రీలంక తరఫున ఆడే అవకాశం దక్కింది.

## రోహిత్, అర్ష్‌దీప్ పోరాటం వృథా.. భారత్‌పై ఆసీస్ ఘనవిజయం!

జూనియర్ హాకీ టోర్నీ సుల్తాన్ ఆఫ్ జోహర్ కప్ 2025లో భారత్‌కు మరో పరాజయం ఎదురైంది. బుధవారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత జూనియర్ హాకీ టీమ్ 2–4 తేడాతో ఓటమిపాలైంది. మలేసియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో టీమిండియాకు ఇది రెండో పరాజయం.

భారత్ తరఫున కెప్టెన్ రోహిత్(22వ నిమిషం), అర్ష్‌దీప్ సింగ్(60వ నిమిషం) గోల్స్ చేశారు. ఆస్ట్రేలియా తరఫున ఆస్కార్ స్ప్రోల్ (39వ నిమిషం, 42వ నిమిషం), ఆండ్రూ పాట్రిక్ (40వ నిమిషం), కెప్టెన్ డిలన్ డౌనీ (51వ నిమిషం) గోల్స్ సాధించారు. మ్యాచ్ తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు హోరాహోరీగా తలపడటంతో ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. రెండో క్వార్టర్ ప్రారంభమైన కాసేపటికే టీమిండియాకు పెనాల్టీ కార్నర్ లభించింది. ఈ అవకాశాన్ని భారత కెప్టెన్ రోహిత్ గోల్‌గా మలిచాడు. ఆ వెంటనే 25వ నిమిషంలో అమిర్ అలీ గోల్ కోసం ప్రయత్నం చేయగా.. ఆస్ట్రేలియా గోల్ కీపర్ అడ్డుకున్నాడు. మూడో క్వార్టర్‌లో ఆసీస్ వరుగా మూడు గోల్స్ నమోదు చేసి పైచేయి సాధించింది. 39వ నిమిషంలో అద్భుతమైన మూవ్‌తో ఆస్కార్ స్ప్రోల్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. 40వ నిమిషంలో ఆండ్రూ పాట్రిక్ గోల్ కొట్టగా.. మరో రెండు నిమిషాల వ్యవధిలోనే మరో గోల్ కొట్టిన ఆస్కార్ ఆసీస్ ఆధిక్యాన్ని మూడింతలు చేశాడు. ఆఖరి క్వార్టర్‌లో డిలన్ డౌనీ గోల్ కొట్టి విజయాన్ని ఖాయం చేశాడు. మ్యాచ్ చివరి నిమిషంలో అర్ష్‌దీప్ సింగ్ గోల్ చేసినా ఫలితం లేకపోయింది. భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను శుక్రవారం ఆతిథ్య మలేసియాతో ఆడనుంది. పాయింట్స్ టేబుల్‌లో భారత్ రెండు విజయాలు రెండు ఓటములతో రెండో స్థానంలో కొనసాగుతుండగా.. ఆస్ట్రేలియా 3 విజయాలు ఒక డ్రాతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్‌తో పాటు గ్రేట్ బ్రిటన్, పాకిస్థాన్, మలేసియా, న్యూజిలాండ్ జట్లు ఈ టోర్నీలో ఆడుతున్నాయి.





## అహ్మదాబాద్‌లో 2030 కామన్‌వెల్త్ క్రీడలు: కేంద్ర మంత్రి జైశంకర్



న్యూఢిల్లీ: గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు జరగనున్నాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇవాళ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన తన ఎక్స్ అకౌంట్ వేదికగా ఈ అంశాన్ని ప్రకటించారు. 2030లో జరిగే కామన్‌వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇది భారత దేశానికి, గుజరాత్‌కు గర్వకారణమన్నారు. ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాల కల్పనకు, క్రీడా టాలెంట్‌ను వెలికి తీసేందుకు ప్రధాని మోదీ విజన్ నిదర్శనంగా పనిచేస్తుందన్నారు. అయితే 2036లో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించాలనుకుంటున్న భారత్‌కు.. కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణ ఓ ప్లాట్‌ఫామ్‌గా నిలిచే అవకాశం ఉన్నది. నవంబర్ 26వ తేదీన స్కాట్‌లాండ్‌లోని గ్లాస్‌గోవ్‌లో జరగనున్న జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో అహ్మదాబాద్ అంశాన్ని పరిశీలించనున్నారు.

## అప్పుడే మనం ఓడిపోయినట్లు.. విరాట్ కోహ్లీ ఆసక్తికర ట్వీట్

ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కు ముందు భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆసక్తికర పోస్టు పెట్టారు. 'పోరాటం ఆపాలని ఎప్పుడైతే నిర్ణయించుకుంటామో.. అప్పుడే మనం ఓడిపోయినట్లు' అంటూ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఇప్పటికే టెస్టులు, టీ20ల నుండి రిటైర్ అయిన ఈ స్టార్ 2027 వన్డే ప్రపంచకప్ వరకూ కొనసాగుతారా..? లేక మధ్యలోనే రిటైర్ అవుతారా..? అన్న చర్చ నడుస్తోంది.



అక్టోబర్ 19న పెర్త్‌లో ఆస్ట్రేలియాతో జరిగే తొలి వన్డే మ్యాచ్‌లో కోహ్లీ ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లీ పోస్టు పెట్టడం ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా.. భారత్–ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్‌లో తొలి మ్యాచ్ అక్టోబర్ 19న పెర్త్‌లో జరుగనున్నది. భారత జట్టు ఈ నెల 15న రెండు బ్యాచ్‌లుగా ఆస్ట్రేలియాకు బయలుదేరి వెళ్తుంది. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రాకరం.. మొదటి బృందంలో ఆటగాళ్లు ఉదయం విమానంలో బయలుదేరి వెళ్తారు. రెండో బృందం సాయంత్రం వెళ్తుంది. బిజినెస్ క్లాస్ టిక్కెట్ల లభ్యత, ప్రయాణ ఏర్పాట్లపై ఆధారపడి ఉంటుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. చాలా రోజుల తర్వాత కోహ్లీ భారత జట్టు తరఫున మైదానంలోకి బరిలోకి దిగుతుండడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 'వెల్‌కమ్ బ్యాక్ కింగ్' అంటూ హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యింది.

## మరో రికార్డు చేరువలో రోహిత్



హైదరాబాద్: భారత్–ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ జరగనుంది. అక్టోబర్ 19న తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభంకానుంది. మూడు వన్డేలు, ఐదు టి20లు రెండు మధ్య జరుగనున్నాయి. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డును సృష్టించనున్నాడు. అంతర్జాతీయంగా రోహిత్ 500వ మ్యాచ్ ఆడనున్నాడు. టీమిండియా తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లో సచిన్ టెండూల్కర్(664) ముందువరసలో ఉండగా తరువాత వరసగా విరాట్ కోహ్లీ(550), ఎంఎల్ ధోనీ(535), రాహుల్ ద్రవిడ్(504) ఉన్నారు. ప్రస్తుతం రోహిత్ 499 మ్యాచ్‌లు ఆడాడు. రోహిత్ 273 వన్డేలు, 159 టి20లు, 67 టెస్టులు ఆడాడు. వన్డేలకు భారత జట్టు: శుభ్‌మన్ గిల్(కెప్టెన్), శ్రేయస్ అయ్యర్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అక్షర పటేల్, కెఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, సిరాజ్, అర్షదీప్, ప్రసిద్ధ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, ధృవ్ జురెల్(కీపర్), కుల్‌దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్

## ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో అఫ్గాన్ ప్లేయర్ల హవా..

దుబాయి: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) బుధవారం తాజాగా ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో అఫ్గానిస్థాన్ స్టార్ రషీద్ ఖాన్ బౌలింగ్ విభాగంలో టాప్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అసాధారణ బౌలింగ్‌ను కనబరిచి అఫ్గాన్‌కు సిరీస్‌ను సాధించి పెట్టిన రషీద్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి దూసుకెళ్లాడు. తాజా ర్యాంకింగ్స్‌లో రషీద్ ఏకంగా ఐదు స్థానాలు ఎగబాకి టాప్ ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. రాజకీయ పార్టీ సభ్యత్వం తాజా వార్తలు సేవ కెరీర్ మార్గదర్శకత్వం ఆరోగ్య బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు వార్తా సేవ క్రైమ్ నవలలు లైఫ్ స్టైల్ బ్లాగ్ స్టాక్ మార్కెట్ కోర్సులు ఈ క్రమంలో ఇప్పటి వరకు అగ్రస్థానంలో కొనసాగిన సౌతాఫ్రికా స్టార్ కేశవ్ మహరాజ్‌ను వెనక్కి నెట్టి టాప్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. మహీశ్ తీక్షణ (శ్రీలంక) మూడో, జోఫ్రా ఆర్చర్ (ఇంగ్లండ్) నాలుగో ర్యాంక్‌ను సాధించారు. భారత స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఒక ర్యాంక్‌ను కోల్పోయి ఐదో స్థానంలో నిలిచాడు. మరో భారత స్పిన్నర్ రవీంద్ర జడేజా పదో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. బ్యాటింగ్ విభాగంలో టీమిండియా స్టార్ ఆటగాడు శుభ్‌మన్ గిల్ అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. గిల్ 784 పాయింట్లతో టాప్ ర్యాంక్‌ను కాపాడుకున్నాడు. అఫ్గాన్ స్టార్ ఇబ్రహీం జద్రాన్ తాజా ర్యాంకింగ్స్‌లో ఏకంగా 8 ర్యాంక్‌లు ఎగబాకి ఏకంగా రెండో ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. బంగ్లా సిరీస్‌లో రాణించడంతో ఇబ్రహీం ర్యాంక్ గణనీయంగా పెరిగింది. భారత ఆటగాళ్లు రోహిత్ శర్మ మూడో, విరాట్ కోహ్లీ ఐదో, శ్రేయస్ తొమ్మిదో ర్యాంక్‌లో కొనసాగుతున్నారు.






# దేవరకొండకు.. ఇది 'కాంతార' లాంటి కిక్కిస్తుందా?




"విజయ్ దేవరకొండ విశ్వరూపం చూస్తారు!".. దర్శకుడు రాహుల్ సంకృత్యన్ 'డ్యూడ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అన్న ఈ ఒక్క మాట, ఇప్పుడు ఇండస్ట్రీలో పెద్ద చర్చకు దారితీసింది. ఇది కేవలం సినిమాపై హైప్ పెంచడానికి వాడిన పదంలా కాకుండా, దాని వెనుక ఒక లోతైన అర్థం ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. ముఖ్యంగా, విజయ్ దేవరకొండ కెరీర్ గ్రాఫ్‌ను, రాహుల్ సంకృత్యన్ గత చిత్రాల స్టైల్ మేకింగ్ ని గమనిస్తున్న వారికి, ఈ 'విశ్వరూపం' అనే మాటలో ఒక 'కాంతార' లాంటి ప్రాజెక్ట్ దాగి ఉందేమో అనే ఆసక్తి మొదలైంది. ంశ్రీబనీ ఖీవజీట – వెట్రిమారన్ తో కోలీవుడ్ కల్ట్ డైరెక్టర్.. ఏంటి మ్యాటర్? రాహుల్ సంకృత్యన్ ఒక విలక్షణమైన దర్శకుడు. అతని మొదటి చిత్రం 'ట్యాక్సీవాలా'లో 'ఆత్మ' అనే శక్తిని, రెండో చిత్రం 'శ్యామ్ సింగ రాయ్'లో 'పూర్వజన్మ' అనే ఆధ్యాత్మిక కాన్సెప్ట్‌ను కథలో కీలక అంశాలుగా మార్చారు. ఇప్పుడు మూడో సినిమాకు ఏకంగా 'విశ్వరూపం' అనే పదం వాడారంటే, ఈసారి కేవలం ఆత్మలనో, పునర్జన్మలనో కాకుండా, అంతకు మించిన ఒక దైవిక శక్తిని కథలో చూపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఇది విజయ్ దేవరకొండ కెరీర్‌కు అత్యంత కీలకమైన ప్రాజెక్ట్‌గా మారే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండకు మాస్, క్లాస్ ప్రేక్షకుల్లో స్ట్రాంగ్ ఫాలోయింగ్ ఉంది. కానీ, గత కొంతకాలంగా ఆయన చేసిన కమర్షియల్ సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. ఒక నటుడిగా తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుని, తనలోని అసలైన నటనను బయటకు తీయాలనే ఒక పవర్‌ఫుల్ స్క్రిప్ట్ కోసం విజయ్ ఎదురుచూస్తున్నాడు. సరిగ్గా ఇలాంటి సమయంలోనే ఈ పీరియాడికల్ డ్రామా అతని కెరీర్‌ను మలుపు తిప్పే ఆయుధంగా మారవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సినిమా కథ 1854ల మధ్య కాలంలో రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో జరిగిన ఒక నిజ జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతోందని ప్రచారం జరుగుతోంది. ఇందులో చారిత్రక అంశాలతో పాటు, దైవత్వం అనే కీలకమైన పాయింట్ కూడా ఉంటుందని టాక్. ఇక్కడే ఈ సినిమాకు 'కాంతార'తో పోలిక వస్తోంది. 'కాంతార' చిత్రం రిషబ్ శెట్టిని ఒక నటుడిగా మరో స్థాయిలో నిలబెట్టింది. అందులోని దైవత్వం, స్థానిక సంస్కృతి, క్లైమాక్స్‌లో రిషబ్ నటన దేశవ్యాప్తంగా ప్రేక్షకులను కట్టిపడేశాయి. 'కాంతార' ప్రీక్వెల్ 'చాప్టర్ 1' ఏకంగా 700 కోట్లను టచ్ చేసి సౌత్ ఇండస్ట్రీలో బిగ్గెస్ట్ హిట్స్ లో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు రాహుల్ సంకృత్యన్ కూడా అలాంటి ఒక రా, రస్టిక్, దైవిక అంశాలతో కూడిన కథను విజయ్‌తో చేస్తున్నాడని టాక్. ఒకవేళ ఈ ప్రచారం నిజమైతే విజయ్ 'విశ్వరూపం'కు బాక్సాఫీస్ షేక్ అవ్వడం పక్కా. అలాగే విజయ్ దేవరకొండకు నటుడిగా గుర్తింపును తెచ్చిపెడుతుంది. 'కాంతార' రిషబ్ శెట్టికి ఎలాగైతే ఒక మరపురాని కిక్ ఇచ్చిందో, ఈ సినిమా కూడా విజయ్‌కు అలాంటి ఒక కిక్ ఇస్తుందో లేదో చూడాలి.



# పెద్ది ఆ ఛాన్స్ ఇవ్వొద్దంటున్న చరణ్..!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పెద్దితో పెద్ద టార్గెట్ నే పెట్టుకున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ సినిమాలో చరణ్ కి జతగా జాన్వి కపూర్ నటిస్తుంది. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు పెద్దితో మరోసారి తన లక్ టెస్ట్ చేసుకోవాలని చూస్తుంది. దేవర ఎన్టీఆర్ ఫ్యాన్స్ ని సాటిస్ఫై చేసినా కూడా జాన్వి కపూర్ పోర్షన్ మాత్రం ఆమెకు ఏమాత్రం యూజ్ అవ్వలేదు. అందుకే అమ్మడు పెద్ది మీద చాలా హోప్స్ తో ఉంది. ం బుచ్చి బాబుకి చరణ్ రూల్స్.. ఐతే పెద్ది సినిమా విషయంలో బుచ్చి బాబుకి చరణ్ కొన్ని రూల్స్ ని పెట్టాడట. సినిమా అనుకున్న విధంగా చేసేలా కంఫర్ట్ జోన్ సిద్ధం చేసిన చరణ్ సినిమా బాగా వస్తుందని మధ్యలో ఆపేసి రెండో పార్ట్ కూడా చేద్దామని ప్లానింగ్ వద్దని అన్నాడట. బుచ్చి బాబుకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన చరణ్ సినిమాను ఎట్టి పరిస్థితుల్లో ఒక సినిమాగానే ముగించమని చెప్పాడట. ఈమధ్య పాన్ ఇండియా సినిమాల్లో రెండు భాగాలు అన్నది ప్యాషన్ అయ్యింది. ఐతే అందులో కొన్ని పార్ట్ 2 కావాల్సిందే అనిపించేలా ఉండగా మరికొన్ని మాత్రం అసలు ఈ సినిమా రెండు భాగాలు అవసరమా అన్నట్టు ఉంటున్నాయి. అందుకే అలాంటి రిస్క్ తీసుకోకుండా పెద్ది సినిమాను పార్ట్ 1 అండ్ 2 అనేలా కాకుండా ఒకే సినిమాగా తెరకెక్కించాలని చెప్పాడట. చరణ్ సజెషన్స్ ని బుచ్చి బాబు కూడా చాలా పాజిటివ్ గా రిసీవ్ చేసుకున్నాడని తెలుస్తుంది. స్టార్ సినిమాలు రెండు భాగాలు.. బుచ్చి బాబు చరణ్ ఈ కాంబోలో వస్తున్న పెద్ది మరోసారి చరణ్ స్టామినా ఏంటో తెలిసేలా చేస్తుందని అంటున్నారు. సినిమాకు రెహమాన్ ఇస్తున్న మ్యూజిక్ కూడా సినిమా రేంజ్ పెంచేస్తాయని



అంటున్నారు. సో పెద్ది ప్లానింగ్ చూస్తే చరణ్ రేంజ్ మరోసారి గ్లోబల్ రేంజ్ రీచ్ అయ్యేలా వస్తుందనిపిస్తుంది. స్టార్ సినిమాలు రెండు భాగాలు అనేది ఒక సెంటిమెంట్ గా మారింది. పెద్ది నుంచి చరణ్ దానికి బ్రేక్ చేసేలా ప్లాన్ చేస్తున్నాడు. అఫ్కోర్స్ ఇప్పటివరకు చరణ్ ఇలా పార్ట్ 2 అంటూ ఏ సినిమా చేయలేదు. అలా రెండు భాగాలు చెప్పాల్సిన కథ వస్తే తప్పకుండా అలా చేసినా ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తారు కానీ ఒక కథగా చెప్పాల్సిన సినిమాను రెండు భాగాలు చేసి ఫెయిల్ అవ్వడం ఎందుకని ఆడియన్స్ భావిస్తున్నారు. పెద్ది మాత్రమే కాదు నెక్స్ట్ సినిమాల విషయంలో కూడా చరణ్ ఇదే ప్లానింగ్ తో వస్తాడని అంటున్నారు. చరణ్ పెద్ది తర్వాత నెక్స్ట్ సుకుమార్ తో సినిమా ఫిక్స్ చేసుకున్నాడు. ఆ సినిమా రంగస్థలం 2 అని టాక్. ఐతే అంతకుముందు ఇదే సినిమా హార్ట్ రేస్ బ్యాక్ డ్రాప్ తో వస్తుందని అన్నారు. త్వరలోనే ఆర్సీ 17 సినిమాకు సంబంధించిన అప్డేట్ వస్తుంది.

# మాస్ రాజా మాస్టర్ ప్లాన్ అదుర్స్..!

మాస్ మహారాజ్ రవితేజ ఈ నెల చివర్లో మాస్ జాతర సినిమాతో రాబోతున్నాడు. భాను భోగవరపు డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటించింది. ధమాకా కాంబో కాబట్టి మూవీ మీద ఎక్స్‌పెక్టేషన్స్ బాగున్నాయి. సితార నాగ వంశీ మాస్ రాజా ఫ్యాన్స్ కి మరో మస్త్ జబర్దస్త్ ఎంటర్టైనర్ అందిస్తాడని ఆశిస్తున్నారు. ఇక ఈ సినిమా తర్వాత రవితేజ కిషోర్ తిరుమల డైరెక్షన్ లో ఒక సినిమా చేస్తున్నాడు. కిషోర్ తిరుమల సినిమాలన్నీ కూడా ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ గా వచ్చాయి. రవితేజకు జతగా కెతిక శర్మ, ఆషిక రంగనాథ్.. రవితేజతో కూడా అలాంటి ఒక ఎంటర్టైనింగ్ సినిమాతోనే వస్తున్నాడని తెలుస్తుంది. రవితేజ కిషోర్ తిరుమల సినిమాకు భర్త మహాశయులకు విజ్ఞప్తి టైటిల్ పెట్టే ఆలోచనలో ఉన్నారట. ఈ మూవీలో రవితేజకు జతగా కెతిక శర్మ, ఆషిక రంగనాథ్ లు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమాను 2026 సంక్రాంతికి రిలీజ్ లాక్ చేశారు. సంక్రాంతికి ఈసారి రవితేజ సినిమాను ఎలాగైనా తీసుకొచ్చే ప్లానింగ్ లో ఉన్నారు మేకర్స్. పోటీ ఉన్నా సంక్రాంతి సీజన్ ని క్యాష్ చేసుకోవాలని ఫిక్స్



అయ్యారు. ఈ సినిమా తర్వాత రవితేజ శివ నిర్వాణ కాంబో సినిమా ఉంటుందని టాక్. లవ్ స్టోరీస్ తో ప్రేక్షకులను అలరించిన డైరెక్టర్ శివ ఖుషి తర్వాత రెండేళ్లు గ్యాప్ తీసుకున్నాడు. ఇప్పుడు రవితేజతో సినిమా అది కూడా ఒక థ్రిల్లర్ అటెంప్ట్ చేస్తున్నాడని తెలుస్తుంది. ఈ సినిమాతో పాటు రవితేజ కళ్యాణ్ శంకర్ కాంబోలో ఒక సినిమా వస్తుందని తెలుస్తుంది. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ సినిమాను నిర్మిస్తున్నారట. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో కళ్యాణ్ శంకర్ ఆడియన్స్ ని ఇంప్రెస్ చేశాడు. ఇప్పుడు రవితేజతో ఒక సూపర్ హీరో ఎంటర్టైనర్ ప్లాన్ చేస్తున్నాడట. ఈ సినిమా కథ కూడా డిఫరెంట్ గా ఉంటుందని తెలుస్తుంది. ఒక దానికి మించి మరొకటి అనేలా రవితేజ ప్రాజెక్ట్స్.. ధమాకా తర్వాత రవితేజ చేస్తున్న సినిమాలన్నీ కూడా పెద్దగా వర్క్ అవుట్ కాలేదు. కానీ అతను ప్రయత్నాలు మాత్రం ఆగట్లేదు. ఒక దానికి మించి మరొకటి అనేలా రవితేజ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. ముఖ్యంగా ఈసారి నెక్స్ట్ రాబోతున్న సినిమాలు ఆ కాంబినేషన్స్ మాస్ రాజా ఫ్యాన్స్ కి కచ్చితంగా మంచి ట్రీట్ అందిస్తాయని చెప్పొచ్చు. రవితేజ నెక్స్ట్ సినిమాలతో పెద్ద ప్లానింగ్ తోనే ఉన్నారని అనిపిస్తుంది. మాస్ మహారాజ్ రవితేజ మాస్ స్టామినా ఏంటో తెలుసు కాబట్టి మళ్లీ ఒక సూపర్ హిట్ పడితే ఆయన ఫాం లోకి వచ్చే పరిస్థితి కనబడుతుంది. ఆ సూపర్ హిట్ ఏది అవుతుంది అని ఫ్యాన్స్ కూడా వెయిట్ చేస్తున్నారు.









Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**